## స్వచ్ఛత, పర్యావరణం, జల సంరక్షణ కోసం గాంధీ సంస్థలు కృషి చేయాలి : మంత్రి కేటీఆర్



మంత్రి కేటీఆర్‌కు గాంధీ కాంస్య విగ్రహాన్ని బహూకరిస్తున్న యానాల రాధిక

కవాడిగూడ, అక్టోబర్ 2 : గాంధీ జయంతి సందర్భంగా గాంధీ సంస్థల ఆధ్వర్యంలో రాష్ట్ర ఐటీ, పురపాలక శాఖ మంత్రి కేటీఆర్‌కు గాంధీజీ కాంస్య విగ్రహంతో పాటు, 'బాపుబాట' పుస్తకాన్ని గాంధీ గ్లోబల్ ఫ్యామిలీ, గాంధీ జ్ఞాన్ ప్రతిష్ఠాన్ సంస్థల మహిళా విభాగం రాష్ట్ర కన్వీనర్ యానాల రాధిక, విద్యార్థి విభాగం రాష్ట్ర కన్వీనర్ టీఆర్‌సీ. వర్ధన్ ట్యాంక్‌బండ్ అంబేద్కర్ విగ్రహం వద్ద ఏర్పాటు చేసిన దళిత బంధు వాహనాల ప్రారంభోత్సవ కార్యక్రమంలో అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. స్వచ్ఛత, పర్యావరణం, జల సంరక్షణ కోసం గాంధీ సంస్థలు కృషి చేయాలని అన్నారు. కేటీఆర్‌తో పాటు రాష్ట్ర మంత్రి తలసాని శ్రీనివాస్‌యాదవ్, జలమండలి మేనేజింగ్ డైరెక్టర్, సీనియర్ ఐఏఎస్ అధికారి ఎం.దానకిశోర్, జలమండలి అసిస్టెంట్ డైరెక్టర్ జాల సత్యనారాయణ, గాంధీ సంస్థల ఛైర్మన్ డాక్టర్ గున్నా రాజేందర్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి డాక్టర్ యానాల ప్రభాకర్‌రెడ్డి, ప్రచార కార్యదర్శి కె.సుభాష్ చంద్ర, టి.సురేందర్ పాల్గొన్నారు.

## మాలల జనాభా దామాషా ప్రకారం దళిత బంధు కేటాయించాలి



సమావేశంలో మాట్లాడుతున్న జేఏసీ ఛైర్మన్ చెరుకు రాంచందర్

కవాడిగూడ, అక్టోబర్ 2 : ధళిత బంధును మాలల జనాభా దామాషా ప్రకారంగా కేటాయించాలని తెలంగాణ రాష్ట్ర మాల సంఘాల జేఏసీ ఛైర్మన్ చెరుకు రాంచందర్, వర్కింగ్ ప్రెసిడెంట్ తాళ్లపల్లి రవి, గుడిమల్ల వినోద్ కుమార్‌లు రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు సోమవారం లోయర్ ట్యాంక్‌బండ్‌లోని డాక్టర్ బీఆర్ అంబేద్కర్ భవన్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ.. దళిత బంధు పథకంలో మాలలకు న్యాయం జరిగేట్లు చూడాలని, అదే విధంగా మాలలకు డబుల్ బెడ్‌రూం ఇండ్లు, గృహలక్ష్మి పథకం ద్వారా ఇచ్చే ఆర్థిక సహాయం అందజేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జేఏసీ కన్వీనర్ నల్లాల కనకరాజు, చీఫ్ కో-ఆర్డినేటర్ మందల భాస్కర్, చీఫ్ అడ్వైజర్ రావుల అంజయ్య, ఆర్‌వీ గిరి, కో-ఛైర్మన్ గడ్డం సత్యనారాయణ, వైస్ ఛైర్మన్ టి. అనిల్, బ్యాటరీ శివరాజు, మద్దెల ప్రభాకర్, గ్రేటర్ ఉత్తమ్ సుమన్, వర్కింగ్ ఛైర్మన్ డి. సత్యనారాయణ, బలవంతరావు, భుజంగరావు, రాజు తదితరులు పాల్గొన్నారు.

## సీనియర్స్ సిటిజన్స్ వేడుకలు..

కవాడిగూడ, అక్టోబర్ 2: సీనియర్స్ సిటిజన్‌ల వేడుకలు ఉల్లాసంగా ఉత్సాహంగా సాగాయి. లయన్స్ ఇంటర్నేషనల్, సీనియర్ సిటిజన్స ఫోరం సంయుక్త ఆధ్వర్యంలో సోమవారం కవాడిగూడ డివిజన్ దోమలగూడలో గల ఏవీ కళాశాల ప్రాంగణంలో నిర్వహించిన సీనియర్ సిటిజన్స్ డే 20 వ వార్షికోత్సవ వేడుకలకు పెద్ద సంఖ్యలో సీనియర్ సిటిజన్‌లు తరలివచ్చారు. ఇక్కడ వారికి వివిధ రకాల వైద్య పరీక్షలు నిర్వహించి అవసరమైన మందులు పంపిణీ చేశారు. అనంతరం వివిధ రకాల ఆటా పాటలతో పోటీలు నిర్వహించి బహుమతులను అందజేశారు. లయన్స్ ఇంటర్నేషనల్ డైరెక్టర్ బాబురావు, సునిల్ కుమార్, నరేందర్ రెడ్డి, జూలూరొ రఘు, హరినాయణ్, జీకే. రమణ, నాగేష్, లక్ష్మీ, కో-ఆర్టినేటర్ సునిల్ తదితరులు పాల్గొన్నారు.

## రాజ్యాంగ లక్ష్యాలను రక్షించుకోవాలి

చిక్కడపల్లి,అక్టోబర్ 2 : రాజ్యాంగ లక్ష్యాలను రక్షించుకోవాలని కేవీపీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి టి.స్కైలాబ్ బాబు అన్నారు. సోమవారం చిక్కడపల్లిలోని కుల వివక్షత పోరాట సమితి (కేవీపీఎస్) రాష్ట్ర కార్యాలయంలో వద్ద కేవీపీఎస్ 25వ అవిర్భావ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సైల్కాబ్ బాబు మాట్లాడుతూ.. రాజ్యాంగాన్ని రద్దు చేయాడానికి బీజేపీ సర్కారు ప్రయతిస్తుందని ఆరోపించారు. వివిధ సంఘాల నాయకులు కోట రమేశ్, టి.నాగరాజు, ఎం.దశరథ్, రాంబాబు ఎండి. రఫీక్, అశోక్‌రెడ్డి, గోవర్ధన్ తదితరలు పాల్గొన్నారు.

# రాష్ట్ర సమగ్రాభివృద్ధే లక్ష్యంగా ముందుకు

**• ఎమ్మెల్యే ముఠా గోపాల్**

కవాడిగూడ, అక్టోబర్ 2 : రాష్ట్ర సమగ్రాభివృద్ధే లక్ష్యంగా బీఆర్‌ఎస్ ప్రభుత్వం ముందుకు సాగుతుందని ఎమ్మెల్యే ముఠా గోపాల్ అన్నారు. ఈ మేరకు సోమవారం భోలక్‌పూర్ డివిజన్‌లోని గంటసాల క్రీడామైదానంలో దళిత బంధు పథకం ద్వారా డివిజన్‌కు ఒకటి చొప్పున ఆరు మంది లబ్ధిదారులకు చెత్త, వ్యర్థాల రవాణా వాహనాలను ఎమ్మెల్యే ముఠా గోపాల్ జలమండలి అధికారులతో కలిసి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ వాహన లబ్ధిదారునికి ప్రతి నెలా రూ.1. 20 లక్షలు ఆర్థికంగా లాభం చేకూరడంతో పాటు ప్రజలకు మెరుగైన సేవలు అందుతాయని అన్నారు. ప్రతి వాహన దారునికి జలమండలి అధికారులే స్వయంగా పని కల్పిస్తారని పేర్కొన్నారు. వాహన కార్మికుల రక్షణ కోసం సుమారు రూ.3 వేలు విలువజేసే సామగ్రిని సైతం ప్రభుత్వమే అందజేస్తుందని పేర్కొన్నారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఎప్పటికప్పుడు సమస్యలు పరిష్కరించుకునేందుకు యుద్ధ ప్రాతిపదికన చర్యలు తీసుకుంటూ ప్రభుత్వం కోట్లాది రూపాయలు వెచ్చిస్తున్నదని అన్నారు. చెత్త రవాణా వాహనాల ద్వారా ప్రజలకు పారిశుధ్య సేవలు అందుతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్‌ఎస్ రాష్ట్ర నాయకుడు ముఠా జయసింహ, ఆరు డివిజన్ల బీఆర్‌ఎస్ అధ్యక్షులు వై.శ్రీనివాస్ రావు, ఆర్. మోజెస్, నర్సింగ్ ప్రసాద్, రాకేశ్‌కుమార్, వల్లాల శ్యాంయాదవ్, నాయకులు ముచ్చకుర్తి ప్రభాకర్, శ్రీనివాస్‌గుప్తా, సోమసుందరం, శంకర్‌గౌడ్, ఆర్. రాజేశ్, భాస్కర్, జునేద్‌బాగ్దాది తదితరులు పాల్గొన్నారు.



లబ్ధిదారులకు వాహనాలు పంపిణీ చేసిన ఎమ్మెల్యే ముఠా గోపాల్

# గాంధీ, లాల్‌బహదూర్‌శాస్త్రీ జయంతి వేడుకలు




గాంధీ విగ్రహానికి నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే ముఠా గోపాల్ తదితరులు



విద్యార్థులకు నోట్ పుస్తకాలు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే ముఠా గోపాల్

ముషీరాబాద్/ కవాడిగూడ/చిక్కడపల్లి, అక్టోబర్ 2: మహనీయుల ఆశయాలను ముందుకు తీసుకెళ్లినప్పుడే వారికి మనమిచ్చే ఘనమైన నివాళి అని ఎమ్మెల్యే ముఠా గోపాల్ అన్నారు. లాల్‌బహదూర్‌శాస్త్రీ , గాంధీ జయంతి వేడుకలను సోమవారం ఆయా బస్తీలలో ఘనంగా నిర్వహించారు. భోలక్‌పూర్ వెంకటేశ్వర స్వీట్ హౌస్ వద్ద బీఆర్ఎస్ నగర యువజన విభాగం నాయకుడు రవీంద్ర కోక ఆధ్వర్యంలో జయంతి వేడుకలను నిర్వహించారు. అదే విధంగా భోలక్‌పూర్ చౌరస్తాలో వై. శ్రీనివాస్‌రావు ఆధ్వర్యంలో ఎమ్మెల్యే ముఠా గోపాల్ హాజరై గాంధీ చిత్ర పటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. కవాడిగూడ డివిజన్‌లోని లాల్ బహదూర్‌నగర్ బస్తీలో బీఆర్‌ఎస్ యూత్ నాయకుడు వాసు ఆధ్వర్యంలో శాస్త్రీ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. అదే విధంగా భోలక్‌పూర్ డివిజన్‌లోని రంగానగర్‌లో బీఆర్ఎస్ గ్రేటర్ సీనియర్ నాయకుడు ఎమ్మెన్ శ్రీనివాస్ రావు గాంధీజీ విగ్రహానికి పూల మాల వేసి నివాళులర్పించారు.



కవాడిగూడలో లాల్‌బహదూర్‌శాస్త్రీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న ముఠా జయసింహ

• ముషీరాబాద్ నియోజకవర్గంలో సోమవారం జాతిపిత మహాత్మాగాంధీ జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. ముషీరాబాద్ డివిజన్ బాపూజీనగర్‌లో జరిగిన గాంధీ జయంతి వేడుకల్లో ఎమ్మెల్యే ముఠా గోపాల్ పాల్గొని గాంధీ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించి విద్యార్థులకు నోట్ పుస్తకాలు పంపిణీ చేశారు. బీఆర్ఎస్ నాయకులు టి.సోమసుందర్, బి.శ్రీనివాస్‌ల ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో నాయకులు ముఠా జయసింహ, నర్సింగ్ ప్రసాద్, అరుణ్‌కుమార్, శ్రీధర్ రెడ్డి, ఎయిర్‌టెల్ రాజు తదితరులు పాల్గొన్నారు. అదేవిధంగా బీఆర్‌ఎస్ నేత కార్తీక్‌యాదవ్ ఆధ్వర్యంలో జరిగిన వేడుకల్లో మాజీ కార్పొరేటర్ వి.శ్రీనివాస్‌రెడ్డి పాల్గొని గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

• గాంధీనగర్‌లోని గాంధీ విగ్రహం వద్ద బీఆర్‌ఎస్ నా యకుడు గడ్డమీది శ్రీనివాస్ ఆధ్వర్యంలో గాంధీజయంతి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్యే ముఠా గోపాల్ గాంధీ విగ్రాహానికి పూలమాల వేసి ఘనంగ నివాళులర్పించారు.

• చిక్కడపల్లి నగర కేంద్ర గ్రంథాలయంలో గాంధీజయంతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. నగర కేంద్ర గ్రంథాలయం చైర్‌పర్సన్ ప్రసన్న రామ్మూర్తి గాంధీ చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయం సిబ్బంది. విద్యార్థులు పాల్గొన్ణారు.

## మాజీ ప్రజా ప్రతినిధులకు మౌలిక సదుపాయాలు కల్పించాలి

కవాడిగూడ, అక్టోబర్ 2: మాజీ ప్రజా ప్రతినిధులకు అన్ని మౌలిక సదుపాయాలు కల్పించాలని తెలంగాణ మాజీ సర్పంచ్, ఎంపీటీసీ, జెడ్‌పీటీసీ, కౌన్సిలర్స్, ఐక్య వేదిక రాష్ట్ర అధ్యక్షుడు మేడి శంకర్ రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు సోమవారం ఇందిరాపార్కు ధర్నా చౌక్‌లో ఐక్య వేదిక రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో మాజీ ప్రజా ప్రతినిధుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ దీక్ష చేపట్టారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మాజీ ప్రజా ప్రతినిధులకు హెల్త్ కార్డులు, పింఛన్‌లు, ఉచిత బస్‌పాస్ సౌకర్యం, డబుల్ బెడ్‌రూం ఇండ్లు, ఖాలీ స్థలం ఉన్నవారికి రూ. 3 లక్షల స్కీం వర్తింపజేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ఐక్య వేదిక ప్రతినిధులు బట్టె శంకర్, నాగలక్ష్మి, ఆనంద రావు, గడల రాజు, వెంకట్ రెడ్డి, అఫ్జల్, పాండు, అబ్దుల్ తదితరులు పాల్గొన్నారు.

## జవహర్‌నగర్ కమ్యూనిటీహాల్ నిర్వహణ బాధ్యతలు ఇవ్వాలి

చిక్కడపల్లి,అక్టోబర్ 2 : గాంధీనగర్ డివిజన్‌లోని జవహర్‌నగర్ కమ్యూనిటీహాల్ నిర్వహణ సరిగా లేక శుభాకార్యాలు చేసుకునే ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఎస్.ఆర్.టీ, జవహర్‌నగర్ వ్యాయామశాఖ, ఆటస్థలము, కల్యాణ మండపం పరిరణక్ష కమిటీ అధ్యక్షుడు నర్మెట్ట మల్లేశ్ అన్నారు. సోమవారం జవహర్‌నగర్ కమ్యూనిటీ హాల్ ప్రాంగాణంలో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ కమ్యూనిటీహాల్‌లో శుభ్రత లేకపోవడంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. కమ్యూనిటీహాల్ నిర్వాహణ బాధ్యతలు ఎస్.ఆర్.టీ, జవహర్‌నగర్ వ్యాయామశాఖ, ఆటస్థలము, కల్యాణ మండపం పరిరణక్ష కమిటీకి అప్పజెప్పాలని ఎమ్మెల్యే ముఠా గోపాల్, జీహెచ్‌ఎంసీ అధికారులకు, స్థానిక కార్పొరేటర్ పావనిని కోరారు, ఈ సమావేశంలో ప్రధాన కార్యదర్శి గుండు నాగేశ్వర్‌రావు, ఎన్.కృష్ణ, గుండు జగదీశ్, జి.నర్సింహ, కుమార్‌స్వామి, గుండు మహేందర్, దేవయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఎన్నికలకు పార్టీ శ్రేణులు సన్నద్ధం కావాలి

ముషీరాబాద్, అక్టోబర్ 2: శాసన సభ ఎన్నికలకు బీఆర్‌ఎస్ శ్రేణులు సన్నద్ధం కావాలని ఆ పార్టీ యూత్ విభాగం నేత ముఠా జయసింహ కోరారు. సోమవారం రాంనగర్ డివిజన్ బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తల సమావేశంలో ఆయన పాల్గొని ప్రసంగించారు. త్వరలో జరుగనున్న ఎన్నికలకు బూత్ స్థాయిని నుంచి చురుకుగా పని చేయాలని, ప్రతి కార్యకర్తలు గెలుపే లక్ష్యంగా ముందుకు సాగాలన్నారు. గత ఐదేళ్లలో చేసిన అభివృద్ధి, సంక్షేమ ఫలాలను ప్రజల్లోకి తీసుకువెళ్లాలని కోరారు. రాంనగర్ డివిజన్ అధ్యక్షుడు రావులపాటి మోజస్, నాయకులు దామోదర్‌రెడ్డి, గోక నవీన్, గజ్జెల సూర్యనారాయణ, ఎర్రం శేఖర్, దీన్‌దయాళ్‌రెడ్డి, నీలాదేవి తదితరులు పాల్గొన్నారు.